క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ గెలుపు కోరుతూ ఒడ్డు పండగ



పీఎం పాలెం ఆర్‌హెచ్ కాలనీలో ఘటాలతో భక్తులు

పీఎం పాలెం : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కావాలని కోరుతూ వైఎస్సార్ సీపీ స్థానిక నాయకుడు పోతిన ప్రసాద్ శనివారం సాయంత్రం ఆర్‌హెచ్ కాలనీలోని నూకాలమ్మకు ఒడ్డు పండగ నిర్వహించారు. అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌హెచ్ కాలనీకి చెందిన అనేక మంది మహిళలు ఘటాలు నెత్తిపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

కొత్తకొవ్వాడలో ఫ్లాగ్‌మార్చ్



కొత్త కొవ్వాడలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

పద్మనాభం: మండలంలోని పలు గ్రామాల్లో సీఐఎస్ఎఫ్ బలగాలు శనివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. పాత కొవ్వాడ, కొత్త కొవ్వాడ, పెంట, మద్ది, రెడ్డిపల్లి, పొట్నూరు గ్రామాల్లో ఈ మార్చ్ నిర్వహించారు. స్వేచ్ఛగా ఓటు హక్కువినియోగించుకోవాలని తెలియజేస్తూ ఓటర్లకు భరోసా కల్పించారు.

చిన్నారులకు పోటీలు



కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

కొమ్మాది: బోరవానిపాలెంలో గల స్వాంతన చిల్డ్రన్స్ హోమ్‌లో ఆశ్రయి మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జి.ఎస్.ప్రసాదరావు జయంతిని ట్రస్టు సహ వ్యవస్థాపకుడు జి.ఎమ్.బిట్రస్ మనోహర్ నిర్వహించారు. పిల్లలకు కథలు, ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలేబ్, ప్రజ్ఞాన్ కుమార్ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పద్మనాభం: మండలంలోని ఇసకలపాలెం జంక్షన్ వద్ద శనివారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఒకరిని పట్టుకుని కేసు నమోదు చేసినట్టు పద్మనాభం పోలీసులు తెలిపారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన బుగత రామునాయుడు పద్మనాభం నుంచి 12 మద్యం బాటిళ్లు తీసుకెళ్తుండగా... మార్గమధ్యలో ఇసకలపాలెం జంక్షన్ వద్ద రామునాయుడును పట్టుకుని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

మధురవాడ: మధురవాడ ఐటీ సెజ్ రోడ్డులో గల ఇండియా బుల్స్ వద్ద 6 మద్యం బాటిళ్లను కలిగి వున్న ఓ వ్యక్తిని పీఎం పాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం సాయంత్రం ఇక్కడ అనుమానాస్పదంగా సంచరిస్తున్న మధురవాడ ఎస్‌టీఆర్ కాలనీకి చెందిన సుబ్బారావును విచారించి అదుపులోకి తీసుకున్నారు. పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

రహదారులపై పశువులు గోశాలకు తరలింపు



కొమ్మాదిలో రహదారిపై పశువులను తరలిస్తున్న జీవీఎంసీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

తగరపువలస : జీవీఎంసీ మధురవాడ జోన్ 5వ వార్డు కొమ్మాది వైఎస్సార్ నగర్ రహదారిపై సంచరిస్తున్న పశువులను శనివారం జీవీఎంసీ సిబ్బంది వాహనాల్లో అడవివరం శివారులోని గోశాలకు తరలించారు. 'రోడ్లపై పశువులతో ప్రమాదాలు' శీర్షికతో ఈ నెల 5న సాక్షిలో ప్రచురించిన వార్తకు జీవీఎంసీ శానిటేషన్ విభాగం సిబ్బంది స్పందించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఈ పశువుల తరలింపు డ్రైవ్ వరుసగా కొన్ని రోజులపాటు చేపట్టి రహదారులపై వాటి సంచారాన్ని పూర్తిగా అరికట్టాలని కోరుతున్నారు.

టీడీపీ అభ్యర్థికి ఓటడిగే హక్కు లేదు

- నియోజకవర్గ ప్రజలంతా నాకు ఆత్మీయులే
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



పీఎం పాలెంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు



ఎన్నికల ప్రచారంలో హారతి తీసుకుని నమస్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పీఎం పాలెం : భీమిలి నియోజకవర్గ ప్రజలను ఓటు అడిగే హక్కు ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థికి లేదని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. పీఎం పాలెం రామాలయం వెనుక గల కాలనీలో శనివారం సాయంత్రం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీఎంసీ ఆరో వార్డులో అభివృద్ధి అంటూ జరిగిందంటే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా స్థానిక ప్రజలకు కనీసం ముఖం చూపని టీడీపీ అభ్యర్థికి ఈ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారన్నారు. నియోజకవర్గంలోని గడప గడపకూ వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించడంతో ప్రజల గుండెల్లో తనకు, సీఎం జగన్‌కు సుస్థిర స్థానం వుందన్నారు. టీడీపీ అభ్యర్థి మంత్రిగా వెలగబెట్టినా నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని... ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా తనకు ఆత్మీయులే అని తాను గర్వంగా చెప్పగలనన్నారు. జీవీఎంసీ ఆరో వార్డులో సుమారు రూ.వంద కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. స్థానిక ప్రజలకు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సదుపాయం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇలా చెప్పుకుంటూపోతే ఎంతో అభివృద్ధి చేశానని... టీడీపీ అభ్యర్థి తనకు పోటీయే కాదన్నారు. సంక్షేమ పాలన కొనసాగించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గాదె రోశిరెడ్డి, పార్టీ ఆరో వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, కె.వరలక్ష్మి, పోతిన సూరిబాబు, ఎల్లాజీ, వీవీ నరసింహారావు, వెంకటేశ్వర్లు, చందు, మడక ఈశ్వరరావు, పిట్టా రామకృష్ణ, కాశీ ప్రసాద్, రవి, అప్పారావు పాల్గొన్నారు.

అభయ హస్తం పింఛన్ల పంపిణీలో జాప్యం



టి.నగరపాలెంలో మహిళకు అభయహస్తం పింఛను అందిస్తున్న సచివాలయ సిబ్బంది

తగరపువలస: పింఛన్ల పంపిణీలో వలంటీర్ల జోక్యం ఉండకూడదన్న చంద్రబాబు కొర్రీ కారణంగా వీటి పంపిణీలో తీవ్ర జాప్యం జరిగింది. ప్రతీ నెలా ఒకటో తేదీనే కోడికూతకు ముందే వలంటీర్లు అందించే నగదు చేతికి అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీని ప్రభావం అభయ హస్తం పింఛన్లపై కూడా పడింది. ఈ నెల 5న సచివాలయాలు, బ్యాంకులకు సెలవు కారణంగా పింఛను అందక వృద్ధ మహిళలు అల్లాడిపోయారు. భీమిలి డివిజన్‌లో మూడు మండలాల్లో 770 అభయ హస్తం పింఛన్లకు పద్మనాభం మండలంలో ఈ నెల 3నే పంపిణీ ప్రారంభించారు. ఆనందపురం, భీమిలి మండలంలో శనివారం ప్రారంభమై సాయంత్రానికి 544 మందికి పింఛన్లు పంపిణీ చేయగలిగారు. మిగిలిన వారికి ఆదివారం నాటికి లబ్ధిదారులకు ఇవ్వనున్నట్టు ఆయా సచివాలయాల సిబ్బంది తెలిపారు. బంధుప్రీతి, వివక్ష, అవినీతికి తావులేకుండా పనిచేస్తున్న వలంటీర్లు, సచివాలయ వ్యవస్థపై కక్ష కట్టిన చంద్రబాబు, అతని అనుచరులు కలిసి పింఛనుదారులపై ప్రతాపం చూపారని లబ్ధిదారులు వాపోయారు. భవిష్యత్‌లో టీడీపీ నాయకులు సంక్షేమ పథకాలకు అడ్డుతగిలితే గట్టిగా బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

ఇంటికే పింఛన్లు ఇవ్వాలి



ఐదేళ్లపాటు నిక్కచ్చిగా పింఛన్లు ఇంటికి తెచ్చి ఇచ్చిన వలంటీర్ల వల్ల ఉపద్రవమేదో ముంచుకొచ్చినట్టు చంద్రబాబు అండ్ టీమ్ ఇబ్బందులు కలిగించారు. పోలియో బాధితురాలినైన నేను ఆటోలో చిట్టివలస పింఛను కోసం వెళ్లాల్సి వచ్చింది. ఎండల కారణంగా చాలా ఇబ్బంది కలిగింది. ఇంటికి పింఛను ఇచ్చే వారికే నా ఓటు వేయాలనుకుంటున్నాను.

– కొనసన రమణమ్మ, బంగ్లామెట్ట

ఇబ్బంది కలిగించకూడదు



పింఛన్లు అంటేనే అన్ని విధాలుగా వెనుకబడిన వారికి భరోసా కలిగించేవి. అలాంటి వారిని ఇబ్బంది పెట్టే సంఘటన ఇటీవల చంద్రబాబు వల్ల జరగడంతో నాలాంటి దివ్యాంగులు ఎందరో నరకయాతన అనుభవించారు. భవిష్యత్తులో ఇలా జరుగకుండా ఇంటి వద్దకు సంక్షేమ పాలన అందించే వారినే ఎన్నుకుంటాం. కుట్రదారులకు బుద్ధి చెబుతాం.

– కల్లూరి త్రిమూర్తులు, తగరపువలస

నేటి నుంచి నూకాలమ్మ ఉత్సవాలు



నూకాలమ్మ



బీచ్‌లో ఏర్పాటు చేసిన వినోద సాధనాలు

భీమునిపట్నం: భీమిలి గ్రామదేవత నూకాలమ్మ ఉత్సవాలు ఆదివారం నుంచి ఈ నెల 10 వరకు నిర్వహించనున్నారు. ఆదివారం తొలేళ్ల ఉత్సవం సందర్భంగా అమ్మవారిని ఊరేగించడంతోపాటు గంట స్తంభం సమీపంలో ఉత్సవ కమిటీ సమక్షంలో భారీ ఎత్తున బాణసంచా కాలుస్తారు. అలాగే వివిధ నేలవేషాలు, బళ్లవేషాల ప్రదర్శనలుంటాయి. మరుసటి రోజు సోమవారం నుంచి అమ్మవారిని భక్తులు దర్శించుకుంటారు. ఉత్సవాలకు భారీగా తరలివచ్చే భక్తుల కోసం ఆలయ కార్యనిర్వాహక అధికారి బొంగరాల మురళీమోహన్ పర్యవేక్షణలో క్యూలైన్లతోపాటు నీడ కోసం టెంట్‌లు, మంచినీటి సదుపాయం కల్పిస్తున్నారు. బీచ్ ఇసుకలో వివిధ రకాల వినోద సాధనాలు ఏర్పాటు చేస్తున్నారు. జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి పర్యవేక్షణలో సిబ్బంది మంచి నీరు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టడంతోపాటు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రోజూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిచనున్నారు.

ముత్తంశెట్టి సమక్షంలో టీడీపీ నాయకుడి చేరిక



మన్యాల హనుమంతును వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

సీతమ్మధార: టీడీపీ మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు సోదరుడి కుమారుడు, ఆ పార్టీ నాయకుడు మన్యాల హనుమంతు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సీతమ్మధారలోని నివాసంలో శనివారం ఆయనకు ముత్తంశెట్టి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ రాష్ట్రంలో కులం, మతం, పార్టీలు చూడకుండా పథకాలు అందిస్తున్నారన్నారు. పైసా లంచం లేకుండా సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో భీమిలి నియోజకవర్గంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపు కోసం పనిచేస్తానని చెప్పారు.

ఉత్సాహంగా విద్యార్థుల రక్తదానం



రక్తదానం చేస్తున్న ఎన్ఎస్ఆర్ఐటీ విద్యార్థులు



రక్తదానం చేస్తున్న అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాల విద్యార్థులు

తగరపువలస : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సంగివలస అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాలలో శనివారం వైద్య విద్యార్థులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజల కోసం వైద్యులు నినాదంతో అఖిల భారత సర్జన్ల సమాఖ్య – ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 80 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వీరిని డీన్ డాక్టర్ పీవీ సుధాకర్ అభినందించారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి శర్మ, ఏవో శివప్రసాద్ పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని శొంఠ్యాంలో ఉన్న ఎన్ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. లయన్స్ క్లబ్ సహకారంతో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ శిబిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా 83 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బంది రక్తదానం చేయగా వారి నుంచి లయన్స్ క్లబ్ సిబ్బంది సేకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శంభు ప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో మరొకరి ప్రాణాలు కాపాడడానికి రక్తం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాజు మురుగదాస్, ఎన్ఎస్ఎస్ పీవో హరగోపాల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు



ఎంపీడీవో కార్యాలయం ఎదుట రాజీనామా పత్రాలతో వలంటీర్లు

పద్మనాభం: వైఎస్సార్ సీపీకి మద్దతుగా ప్రచారం చేయడానికి మండలంలోని మూడు సచివాలయాలకు చెందిన 60 మంది వలంటీర్లు శనివారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మద్ది సచివాలయానికి చెందిన 24 మంది, రెడ్డిపల్లి 22, పద్మనాభం సచివాలయానికి చెందిన 14 మంది రాజీనామా చేశారు. వీరు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో బి.శైలజకు అందజేశారు. అనంతరం పద్మనాభం జంక్షన్‌లో ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్దకు వెళ్లి జై జగన్ అంటూ నినాదాలు చేశారు. భీమునిపట్నం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను చేతపట్టి ప్రచారం చేయడానికి మేము సైతం అంటూ సిద్ధమయ్యారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు గొర్రిపాటి పెద ఎర్రినాయుడు, తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

ఆరుగురు వలంటీర్ల రాజీనామా

ఆనందపురం : మండలంలోని శొంఠ్యాం, బోని సచివాలయాల పరిధిలో ఆరుగురు వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయా పంచాయతీల కార్యదర్శులకు రాజీనామా పత్రాలు అందజేశారు. బోని సచివాలయం పరిధిలో కనకల శ్రీనివాస్, శొంఠ్యాం సచివాలయం పరిధిలో యర్ర సురేష్, జి.లక్ష్మణరావు, కోరుకొండ సురేష్, శొంఠ్యాన సంతోష్, ప్రసాదు అప్పలరాజు రాజీనామా చేశారు. వీరంతా వైఎస్సార్ సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి గెలుపు కోసం కృషి చేస్తామని ప్రకటించారు.

ప్రత్యేక దర్శనాలు కల్పించాలి

తగరపువలస: చందనోత్సవం రోజున దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక దర్శనాలు కల్పించాలని నగరానికి చెందిన సామాజిక కార్యకర్త జి.అప్పన్న కోరారు. ఈ మేరకు ఆయన శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారికి శనివారం లేఖ రాశారు. వృద్ధులు, దివ్యాంగులకు ఆన్‌లైన్‌లో టికెట్లు కేటాయించాలని సూచించారు. వీరితోపాటు దర్శనానికి మరొకరిని అనుమతించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాంకు పరామర్శ



సీతారాం ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సింహాచలం: అనారోగ్యంతో బాధపడి కోలుకున్న మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాంను శని వారం మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరామర్శించారు. సింహాచలంలోని పాత గోశాల వద్ద ఉన్న సీతారాం స్వగృహానికి ముత్తంశెట్టి వెళ్లి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ధైర్యం చెప్పారు. వైఎస్సార్‌సీపీ 98వ వార్డు నాయకుడు కర్రి సత్తిబాబు, ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి, అడవివరం కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి .. సింహగిరి వర్తక సంఘం అధ్యక్షుడు ముగ్గ కిరణ్ తదితరులు ముత్తంశెట్టి వెంట ఉన్నారు.

ఐఎన్‌టీఎస్‌వోలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సందీప్, తదితరులు

మధురవాడ: మధురవాడ శ్రీచైతన్య ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఐఎన్‌టీఎస్‌వో ఒలంపియాడ్‌లో విశేష ప్రతిభ కనబరిచారు. 289 మంది ఉత్తీర్ణత సాధించి ప్రశంసలందుకున్నారు. విజేతలను శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రీజినల్ ఇన్‌చార్జి అహ్మద్ అలీ, ప్రిన్సిపాల్ సందీప్ అభినందించి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఏజీఎమ్ సురేష్, ప్రైమరీ ఇన్‌చార్జి శైలజ, వైస్ ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరరావు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం



ప్రభుదాస్‌ను అభినందిస్తున్న మూడు మండలాల సిబ్బంది

తగరపువలస : విశాఖ నార్త్ సబ్ డివిజన్ తపాలా ఇన్‌స్పెక్టర్ ఎస్.ప్రభుదాస్‌కు పదోన్నతిపై నూజివీడు బదిలీ అయినందున భీమిలి డివిజన్ తపాలా సిబ్బంది శనివారం సాయంత్రం ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేశారు. టి.నగరపాలెంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల సిబ్బంది పాల్గొని తమకు ప్రభుదాస్ అందించిన సహకారం, ప్రోత్సాహం గుర్తు చేసుకున్నారు. ఆయనకు జ్ఞాపిక అందించి తపాలారంగంలో మరిన్ని సేవలు అందించాలని కొనియాడారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్లు బోని చంద్రశేఖర్, ఎస్.ఆదినారాయణ, హేమసుందర్, అప్పలరమణ పాల్గొన్నారు.

జనారణ్యంలోకి జింకలు



గుడ్లవానిపాలెం బీచ్ వద్ద సంచరిస్తున్న జింక

కొమ్మాది: జనారణ్యంలో జింకలు సంచరిస్తున్నాయి. బీచ్ రోడ్డు గుడ్లవానిపాలెం వద్ద ముత్యాలమ్మ, భూలోకమ్మ గుడి సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద శనివారం సాయంత్రం రెండు జింకలు సంచరించాయి. ఇటుగా వస్తున్న ప్రయాణికులను చూసి బెదిరిపోయాయి.

అయితే జనారణ్యంలోకి వచ్చిన జింకలు వేటగాళ్ల కంట పడితే ఆహారంగా మారిపోతాయని వన్యప్రాణి ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూ అధికారులు సురక్షిత ప్రాంతాలకు జింకలను తరలించాలని కోరుతున్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమ పాలన



వేములవలసలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



దుర్గానగర్‌లో ఎన్నికల ప్రచారంలో పోతిన శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు



స్వతంత్రనగర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న పోతిన హనుమంతురావు

మధురవాడ: ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించే పాలన కొనసాగాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులనే గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతిన హనుమంతురావు, ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్మన్ పోతిన శ్రీనివాసరావు కోరారు. శనివారం సాయంత్రం జీవీఎంసీ 5, 7 వార్డుల్లో ఉత్సాహంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన కొసాగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బలపరచిన ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. అపార్ట్‌మెంట్లు, నివాసాలకు వెళ్లి ఓటు వేయాల్సిన ప్రాధాన్యతను వివరించారు.


- జీవీఎంసీ 5వ వార్డు పరిధి స్వతంత్రనగర్, హుద్‌హుద్ కాలనీ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో పోతిన సురేష్, ఎన్.బాబ్జి, కాశ్మీర్ అప్పారావు, ముచ్చు రామారావు, రాజాం నాయుడు, సూర్రెడ్డి, శివారెడ్డి, జ్యోతిష్, పాత్రుడు, వంకర అప్పారావు, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 7వ వార్డు పరిధి చంద్రంపాలెం ఎన్‌జీజీవోస్ కాలనీ, దుర్గానగర్ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో వివిధ విభాగాల నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, వంకాయల మారుతీప్రసాద్, జగ్గుపిల్లి నరేష్, చేకూరి రజని, పీవీజీ అప్పారావు, పిళ్లా రమణ, మగ్గూరి వెంకటరావు, జగ్గుపిల్లి సాయి, కె.శ్రీదేవి, బంగారు ప్రకాష్, బెల్లాపు పాపారావు, పసుపులేటి గోపి, తమ్మినేని వరలక్ష్మి, పిళ్లా సన్యాసిరావు, పి.రాజు, డాక్టర్ సూర్యనారాయణ, ఎల్లాజీ, దాసరి భాను, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇంటింటా ప్రచారం

తగరపువలస: వైఎస్సార్‌సీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం భీమిలి అర్బన్, రూరల్ మండలంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రెండో వార్డు నాయకులు భీమిలి గొల్లల పాలెం, బిల్లలమెట్ట ప్రాంతంలో కరపత్రాలు పంపిణీ చేశారు. వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, జీరు వెంకటరెడ్డి, చిప్పాడ వెంకటేష్, గుండాసి మధు, బింగి హరికిరణ్‌రెడ్డి, డబ్బీరు ప్రశాంతి, చిల్ల బాబాయిరెడ్డి, చిల్ల ప్రమీల, చేట్ల ఎల్లయ్యరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, చిల్ల గణేష్ రెడ్డి, బోర రామారావు, మునకాల ఆదినారాయణ రెడ్డి, చిల్ల సూరిబాబు, చేట్ల అప్పలసూరమ్మ, దుర్రి రామయ్యమ్మ, జీరు పద్మ, పీతల రాజారావు, సరగడ నాగిరెడ్డి, కొయ్య వెంకటలక్ష్మి పాల్గొన్నారు. భీమిలి మండలం రేఖవానిపాలెం పంచాయితీలో సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పీతల గంగశ్రీను, మల్లేటి హరిశంకర్, మహేష్, పాలపాల పద్మ, ఉష ప్రచారం చేశారు.

విస్తృతంగా వైఎస్సార్ సీపీ ప్రచారం

ఆనందపురం : మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. వేములవలస, పెద్దిపాలెం పంచాయతీ పల్లిపేటలో ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. వేములవలస గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న కాలనీ ఇళ్ల సమస్యను పరిష్కరించి లబ్దిదారులకు స్థలాలను అందించారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బంటుబిల్లి వారి కళ్లాలు, పల్లిపేటలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు నాయకులు గుర్తు చేశారు. భీమిలిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుని, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించుకుంటే అన్ని సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేస్తారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, కోరాడ అప్పలస్వామి నాయుడు, ఎంపీటీసీ సభ్యులు కోరాడ అరుణ, మరుపిళ్ల పద్మజ, కోరాడ అచ్యుత రాంబాబు, దొంతల గోపీకృష్ణ, షిణగం సత్యనారాయణ, కోరాడ అశోక్, రాజారావు, కడగళ్ల నారాయణరావు, పతివాడ నరిసింగరావు, బోద నారాయణప్పడు, గుండు ఎల్లారావు, కూరాకుల వెంకటేష్, పల్లి పైడిసత్యం, ఆకుల సురేష్, పారుపల్లి బంగారయ్య, గుండు గోవిందరావు, గుండు శేషు, సంకాబత్తుల సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



పల్లిపేటలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు



బిల్లలమెట్టపై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రేఖవానిపాలెంలో ఇంటింటా ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు



గొల్లలపాలెంలో సంక్షేమ పథకాలపై ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు